లోన్ ఇస్తామని మోసం

దహెగాం, సెప్టెంబర్ 25 : మండలంలోని ఒడ్డుగూడ గ్రామ పరిధిలోని బ్రాహ్మణ్ చిచ్చాలకు చెందిన దేశ్‌ముఖ్‌ల సంజీవ్‌కు లోన్ ఇస్తామని చెప్పి మోసం చేసిన ఘటన వెలుగుచూసింది. ఎస్ఐ కందూరి రాజు తెలిపిన వివరాల ప్రకారం..సంజీవ్ యూట్యూబ్‌లో వీడియోలు చూస్తుండగా ధని ఫైనాన్స్ యాడ్ వచ్చింది. లింక్‌పై క్లిక్ చేసి లోన్ కోసం అప్లై చేశాడు. రెండు రోజుల తర్వాత ఓ వ్యక్తి ఫోన్ చేసి రూ.8 లక్షలు లోన్ మంజూరైందని డాక్యుమెంట్ చార్జీలు రూ.6550 ఫోన్‌పే చేస్తే అకౌంట్‌లో లోన్ డబ్బు జమవుతాయని చెప్పడంతో సంజీవ్ పంపించాడు. డబ్బులు జమ కాకపోవడంతో సంజీవ్ ఫోన్ చేసి అడిగాడు. డబ్బులు జమకావాలంటే ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లించాలని ఆ వ్యక్తి చెప్పడంతో ఫోన్ పే ద్వారా రూ 24698 చెల్లించాడు. అయినా జమకాలేదు. ఫోన్ చేసి అడుగగా మరో ఇన్‌స్టాల్ మెంట్ కూడా చెల్లించాలని చెప్పాడు. మోసపోయానని తెలుసుకొని మిత్రుల సాయంతో సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 ఫోన్ చేసి సంజీవ్ ఫిర్యాదు చేశాడు. వెంటనే సైబర్ క్రైమ్ అధికారులు మోసం చేసిన వ్యక్తి బ్యాంక్ అకౌంట్‌ను బ్లాక్ చేయించి రూ.31248 హోల్డ్‌లో పెట్టారు. ఈ మేరకు బాధితుడు సంజీవ్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కందూరి రాజు పేర్కొన్నారు.

గుడుంబా పట్టివేత

చింతలమానేపల్లి, సెప్టెంబర్ 25 : గుడుంబా రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని పట్టుకున్నట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ తెలిపారు. మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా గూడెం గ్రామం నుంచి మోటర్ సైకిల్‌పై చింతలమానేపలికి జాడే కుమార్ తరలిస్తుండగా పట్టుకున్నారు. 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని బైక్ సీజ్ చేసి కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ వివరించారు. గుడుంబా అమ్మినా తయారు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 25: జిల్లా కేంద్రంలోని పెద్ద వాగు వద్ద అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు మైనింగ్, రెవెన్యూ, పోలీసులు బుధవారం సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అనుమతులు లేని 11 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే ఫిర్యాదు మేరకు డ్రైవర్లు, ఓనర్లపై సెక్షన్ 303 (2), 21 మైన్స్ అండ్ మినరల్స్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ సతీశ్ తెలిపారు.

వడ్ల లారీ పట్టివేత

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 25: కాగజ్‌నగర్ పట్టణంలోని లారీ అసోసియేషన్ సమీపంలోని వడ్ల లారీని సంబంధిత అధికారులు బుధవారం పట్టుకొని ఎంఎల్ఎస్ పాయింట్ తరలించినట్లు సమాచారం. కాగజ్‌నగర్ డివిజన్‌లోని కౌటాల మండలంలోని ఒక రైస్ మిల్ నుచి వడ్లు తీసుకొస్తుండగా లారీని అధికారులు పట్టుకున్నట్లు తెలిసింది. లారీని ఎందుకు పట్టుకున్నారో తెలియపోవడంపై పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై డీఎస్‌వోకు ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ ఎత్తలేదు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

నస్పూర్,సెప్టెంబరు 25 : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీహెచ్‌పీఎస్ నాయకులు బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. జిల్లా కార్యదర్శి పోచన్న మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం అమలుతో పాటు రాష్ట్ర అసెంబ్లీలో జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ నిధులను విడుదల చేయాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో దేవవరం, దేవదాస్, రాంసాగర్, రవీందర్, రవికుమార్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ ను ఢీ కొట్టిన లారీ

వాంకిడి,సెప్టెంబర్ 25: డివైడర్ ను లారీ ఢీ కొట్టిన ఘటన వాంకిడి మండలంలోని గణేశ్‌పూర్ సమీపంలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. లారీ డ్రైవర్ గౌస్ వివరాల ప్రకారం లారీ ఆసిఫాబాద్ నుంచి చంద్రాపూర్ బయలుదేరగా గణేశ్‌పూర్ వద్ద పశువులు తప్పించే క్రమంలో లారీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టినట్లు తెలిపారు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్రయింట్ అయిన వల్లూరి మహేశ్వర్, తండ్రి: వల్లూరి ముక్తేశ్వర్, వయస్సు: 50 సం।।లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇ.నెం.3- 408/13-5, ఫ్లాట్ నెం. A-4, ప్లట్ ఫ్లోర్, శ్రీ రెసిడెన్సీ, హైటెక్ సిటీ కాలనీ, మంచిర్యాల, ఆదేశానుసారంతో తెలియజేయునది ఏమనగా నా క్రయింట్ ఇంటి నివాస స్థలంమునకు సంబంధించి ఒరిజినల్ లింక దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నెం. 11685/2012, తేది. 16-11-2012, సబ్ రిజిస్ట్రార్ మంచిర్యాల, నా క్రయింట్ తన ఇంటి మంది మంచిర్యాలకు జిరాక్స్ కొరకు తన దృనక్ర వాహనం మీద వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ లింక దస్తావేజు పోయినది, నా క్రయింట్ ఒరిజి దస్తావేజు దొరకదనికి అన్ని ప్రయత్నాలు చేసినా దొరకుండా పోయినది. ఒరిజి విషయము తెలియవరుచుట తేది: 20-09-2024 రోజున పోలీస్ లాట్లెటీటు గారికి రిపోర్టు చేయగా వారు విచారణ జరిపి తేది: 25-09-2024 రోజున ఆర్జి దస్తావేజు దొరకుండా పోయినది అని సర్టిఫికేట్ నెం. 152020092420350762 77 ఇచ్చి ఉన్నారు.

నా క్రయింట్ ఒరిజి ఇచ్చి ఫ్లాట్ పై బ్యాంక్ లోన్ నిమిత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైటెక్ కాలనీ బ్రాంచ్ మంచిర్యాల గారి వద్ద సంప్రదించి యున్నారు. కావున ఒరిజి దస్తావేజు ఎవరికైనా దొరికిన, ఏదైనా ఆక్షేపణలు ఉన్నా, ఏవైనా క్లేమ్లు, చార్జీలు ఉన్న యెడల ఈ దిగువ అడ్రస్సు ప్రకటన తేదీ నుండి 7 రోజులలో ఆధ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియపరుచగలరు.

ఆస్తి వివరాలు:

ఇంటి నివాస స్థలం సర్వే నం.372 హైటెక్ సిటీ కాలని మున్సిపల్ బ్లాక్ నెం.3 లోని 'శ్రీ రెసిడెన్సీ' లోని ఇ.నెం.3- 408/13-5, ఫ్లాట్ నెం. A-4, గ్రౌండ్ ఫ్లోర్, ఫినిష్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్, యొక్క మొత్తం ఏరియా 1100 చ.అ.లు. కామన్ ఏరియా, కార్ పార్కింగ్ యుక్తముగా కలదు. మొత్తం స్థల విస్తీర్ణం 592 చ.గ.లు, అన్ డివైడెడ్ షేర్ ల్యాండ్ ఏరియా విస్తీర్ణం 37 చ.గ.లు, మంచిర్యాల మున్సిపాలిటీ, మందలం: మంచిర్యాల, జిల్లా: మంచిర్యాల.

షెడ్యూల్ -A పూర్తి స్థలం 592 చ.గ.లకు హద్దులు:

తూర్పు: ప్లాటు నెం.308 పడమర : ప్లాటు నెం.305
ఉత్తరం: గీతాజయంతి గారి ప్లాటు నెం. 314 మరియు మల్రాజ్ రవిందర్ గారి ప్లాటు నెం.315
దక్షిణం: 40 ఫీట్ల రోడ్డు.

షెడ్యూల -B ఫ్లాట్ A-4 GROUND FLOOR FINISHED RESIDENTIAL FLAT హద్దులు:

తూర్పు: ఓపెన్ టు స్కై పడమర: కారిడార్
ఉత్తరం: డట్టో దక్షిణం: ఓపెన్ టు స్కై

25-09-2024 మంచిర్యాల

Sd/- **VODNALA SATYANARAYANA PUDARI SRIKAR,** Advocates
Mancherial. Cell No. 9849652083

చట్టాలపై అవగాహన ఉండాలి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి పర్వతపు రవి

చెన్నూర్ టౌన్, సెప్టెంబర్ 25 : విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి పర్వతపు రవి సూచించారు. చెన్నూర్ పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మహిళా చట్టాలు, సైబర్ మోసాలు, బాలికల భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ బార్ కౌన్సిల్ మెంబర్లు, పోలీస్ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలి

జన్నారం, సెప్టెంబర్ 25 :డివిజన్ కార్యాలయంలో ఇన్‌చార్జి సీనియర్ అసిస్టెంట్ షమీమొద్దీన్‌పై చర్యలు తీసుకోవాలని అదే కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ ఠాకూర్ సవిత అధికారులను కోరింది. బుధవారం మండల కేంద్రంలోని డివిజన్ కార్యాలయ ఆవరణలో ఆమె మాట్లాడారు. ఆగస్టులో ఇక్కడికి బదిలీపై వచ్చానని తనకు ఒక్క నెల జీతమే ఇచ్చారని సెప్టెంబర్ నెల జీతం ఇవ్వకుండా షమీమొద్దీన్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, గత 15 సంవత్సరాలు డిప్యూటేషన్‌పై డివిజన్‌లో పనిచేస్తూ కార్యాలయంలో పనిచేసే కిందిస్థాయి ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించింది. అధికారులు స్పందించి సెప్టెంబర్ జీతాన్ని ఇప్పించి, తనకన్నా జూనియర్ అయిన షమీమొద్దీన్ డిప్యూటేషన్‌ను రద్దుచేసి ఆయన స్థానంలో తనను సూపరింటెండెంట్‌గా నియమించాలని కోరారు. దీనిపై మంచిర్యాల డీఎఫ్‌వో శివ్ అశిష్‌సింగ్‌ను వివరణ కోరగా ఆమె సెప్టెంబర్ 23న విధుల్లో జీతం ఇవ్వాలేకపోయామని తెలిపారు.

పశు వైద్యశాల తనిఖీ

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 25 : మండలంలోని దౌడేపల్లిలో పశువుల దవాఖానను మంచిర్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ బుధవారం తనిఖీ చేశారు. పశువుల దవాఖానలోని సమస్యలపై సీపీఐ నాయకులు విన్నవించారు. స్పందించిన ఆయన దవాఖానను పరిశీలించారు. అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేదరి దేవవరం, కేతిరెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 25: గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 28న టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపడుతున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజవేణు పిలుపునిచ్చారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే, బాలికల గురుకులం పాఠశాలలను ఆయన సంఘం నాయకులతో కలిసి బుధవారం సందర్శించారు. ధర్నాలో గురుకులం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సయ్య, కార్యదర్శి చంద్రమౌళి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

తాండూర్, సెప్టెంబర్ 25 : తాండూర్ సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని బుధవారం సంఘ భవనంలో అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులతో కలిసి పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘంలో రైతు రుణ మాఫీ 510 మంది రైతులకు గాను 221 మందికి మాత్రమే మాఫీ అయినవని, మిగతావారికి కాలేదన్నారు. మాఫీ అయిన వారికి తిరిగి రుణం ఇస్తామని తెలిపారు. ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సంఘం పెట్రోల్ బంకు పునరుద్ధరణకు డీసీవో మంచిర్యాల సహాయ సహకారాలు అందించాలని కోరుతూ తీర్మానించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు కడారి రత్నాకర్‌రావు, సభ్యులు గట్టు మరుళీధర్‌రావు, మాసాడి తిరుపతి, కేశెట్టి సంతోష్‌కుమార్, దేవరకొండ రాజన్న, పులుగం తిరుపతి, కడెం పార్వతీబాయి, బీ సత్తమ్మ, ఎంఏ రవూఫ్, సూపర్‌వైజర్ ప్రసాద్, సీఈవో శ్రీనివాస్, అనిల్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పోషణ మిత్ర కార్యక్రమం పరిశీలన

కాసిపేట, సెప్టెంబర్ 25 : కాసిపేట మండలంలోని దేవాపూర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో బుధవారం నిర్వహించిన గిరిజన పోషణ మిత్ర కార్యక్రమాన్ని బెల్లంపల్లి డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ పరిశీలించారు. విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి, పోషకాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆర్‌బీఎస్‌కే బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు బానిస కావద్దు

చెన్నూర్ రూరల్, సెప్టెంబర్ 25: యువత ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని చెన్నూర్ ఎస్ఐ శ్వేత అన్నారు. కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఐ శ్వేత ఆధ్వర్యంలో 'యువత మంచి భవిత' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, షీ టీం సేవలు, ట్రాఫిక్ నిబంధనలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పట్వర్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాంటీన్ నిర్మాణ పనుల వేగవంతం చేయాలి

మందమర్రి రూరల్, సెప్టెంబర్ 25: మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని డీఆర్డీవో కిషన్ ఐకేపీ సిబ్బందికి సూచించారు. బుధవారం ఎంపీడీవోఆఫీస్‌ను సందర్శించి డీఆర్డీవో పనులను పరిశీలించి వివరాలు ఎంపీడీవో రాజేశ్వర్ ను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఐకేపీ ఏపీఎం లలితకుమారి, ఈజీఎస్ ఏపీవో రజియాసుల్తానా, చారి, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే పై విమర్శలు

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 25: మంచిర్యాల అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావుపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ వేణు, ఏసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం

భీమారం, సెప్టెంబర్ 25 : ఎమ్మెల్యే వివేక్‌తో మాట్లాడి చిరు వ్యాపారుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోడెటి రవి పేర్కొన్నారు. భీమారం మండల కేంద్రంలో ఊర చెరువు కబ్జాకు గురైందని కలెక్టర్ కుమార్ దీపక్, తహసీల్దార్‌కు ఇటీవల స్థానిక కాంగ్రెస్ నాయకుడు తైనేని రవి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు 70 మంది చిరువ్యాపారులకు నోటీసులు జారీ చేశారు. చిరు వ్యాపారులతో బుధవారం కాంగ్రెస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, గడ్డం వంశీ దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్‌తో ఫోన్‌లో మాట్లాడగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఓ వైపు కాంగ్రెస్ నాయకుడు తైనేని రవి కలెక్టర్ ఫిర్యాదు చేయగా, మరో వైపు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వివేక్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామనడంపై చిరు వ్యాపారుల్లో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ నాయక్, అన్ని కుల వృత్తుల చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

• అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

గ్రామంలో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

పెంచికల్ పేట్, సెప్టెంబర్ 25 : గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ తివారీ అన్నారు. బుధవారం పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి, కమ్మర్గం, మురళిగూడ, జిల్లెడ గ్రామాల్లో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లతో కలిసి పర్యటించారు. సమస్యలను గ్రామస్తులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రోడ్డు లేక గర్భిణులు రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వినతి పత్రం అందజేశారు. గిరిజన గ్రామాల్లో వైద్య సదుపాయం కోసం సబ్ హెల్త్ సెంటర్ ను నిర్మించాలని కోరారు. మురళిగూడలో మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని తెలిపారు. ప్రాణహిత నది వరద ఉధృతికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, రుణ మాఫీ కాని వారికి మాఫీ చేయాలని రైతులు కోరారు. రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అదనపు కలెక్టర్ అన్నారు. రెవెన్యూ పరిధిలో ఉన్న రోడ్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. మురళిగూడలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. కమ్మర్గం గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం కమర్గం పెద్దవాగు వంతెనను పరిశీలించారు. అంతకుముందు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది కొరత తీర్చాలని మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తారని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఆల్బర్ట్ ఎస్ఐ కొండయ్య తదితరులున్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం ప్రారంభం

బెల్లంపల్లి, సెప్టెంబర్ 25 : బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, కలెక్టర్ కుమార్‌దీపక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 7. 58 కోట్లతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు డిపాజిట్ చెల్లించని స్టాళ్ల లబ్ధిదారులకు మరో నెల రోజులు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం పట్టణంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ 5 ఎంబీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, ఆర్డీవో హరికృష్ణ, విద్యుత్ శాఖ డీఈ రాజన్న, ఏఈలు, ఏసీపీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

హాజీపూర్, సెప్టెంబర్ 25 : హాజీపూర్‌లోని సబ్ స్టేషన్ ముందు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..జగిత్యాల జిల్లా వెల్గటూర్ నుంచి మంచిర్యాల వైపునకు వస్తున్న టిప్పర్ మంచిర్యాల నుంచి లక్షెట్టిపేట వైపునకు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న ఆత్రం జ్యోతిరావు (41) తీవ్రగాయాలతో అక్కడిక్కడే మృతి చెందాడు. బైక్ ఉన్న మరో వ్యక్తి షేక్ తీవ్రంగా గాయపడగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిద్దరూ కుమ్రం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రమాదంపై వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు హాజీపూర్ ఎస్ఐ సురేశ్ తెలిపారు.

బైక్ అదుపు తప్పి..

వాంకిడి,సెప్టెంబర్ 25 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన వాంకిడి మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ మండలం సాలెగూడకు చెందిన నాగోసే మధుకర్ మహారాష్ట్రలోని ఓపెన్ కాస్ట్‌లో పని చేస్తున్నాడు. బుధవారం పని ముగించుకొని బైక్‌పై వస్తుండగా మండలంలోని లంజన్ వీర గ్రామ మూల మలుపు వద్ద ఆవును ఢీ కొట్టాడు. కిందపడడంతో మధుకర్‌కి తీవ్ర గాయాలయ్యాయి. వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని పోలీస్ వాహనంలో ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం ఆసిఫాబాద్ దవాఖానకు తరలించారు.

గుర్తు తెలియని వృద్ధుడికి గాయాలు

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 25: మంచిర్యాల రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నంబర్ 2 దగ్గర ఉన్న గద్దె పై పడుకొని ప్రమాదవశాత్తు కింద పడడంతో గుర్తు తెలియని వృద్ధుడికి గాయాలైనట్లు మంచిర్యాల జీఆర్‌పీ ఎస్ఐ ఏ మహేందర్ తెలిపారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు వారు తెలిపారు. వృద్ధుడి వయస్సు దాదాపు 60 ఏండ్ల వరకు ఉంటుందని, వివరాలు తెలిస్తే 8712658596, 9701112324 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

రైలు కిందపడి మృతి చెందిన యువకుడి గుర్తింపు

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 25: మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఈ నెల 24న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న యువకుడి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు గుర్తించినట్లు మంచిర్యాల జీఆర్‌పీ ఎస్ఐ మహేందర్ బుధవారం తెలిపారు. మందమర్రికి చెందిన బండి శ్రీనివాస్ – రజిత దంపతుల కుమారుడు సాయితేజ (20)ను చదువుకోవాలని తల్లిదండ్రులు మందలించగా మనస్తాపానికి చెందిన సాయితేజ ఈ నెల 24న ఇంట్లో నుంచి వెళ్లిపోయి మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బుగ్గ ఆలయ పరిసరాల్లో స్వచ్ఛతా హీ సేవ

బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శుభ్రం చేస్తున్న ఫారెస్ట్ అధికారులు

కాసిపేట, సెప్టెంబర్ 25 : కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో ఉన్న బుగ్గ దేవాలయం పరిసరాల్లో అటవీ శాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీ క్షేత్ర అధికారి సీహెచ్ పూర్ణచందర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అడవిలో ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వేయద్దన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూ టీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు బీ ప్రవీణ్ నాయక్, గౌరీ శంకర్, తిరుపతి, సతీశ్, ఎఫ్ఎస్వో ప్రభాకర్ రావు, ఎఫ్‌బీవోలు యుగేంధర్, కుమారస్వామి, శంకర్, రాజు, శ్రీధర్, గోపీ కృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం.

మందమర్రి, సెప్టెంబర్ 25: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మందమర్రి మున్సిపాలిటీ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో బాగంగా బుధవారం స్థానిక యాపల్ ఏరియాలోని ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే గ్రౌండ్‌లలో పేరుకు పోయిన పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ యాపల్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకటరమణ, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది సుమతి, కృష్ణప్రసాద్, శ్యాంసుందర్, ప్రదీప్ కుమార్, పున్నం చందర్, వసంత్, శిరీష్, గోపికృష్ణ, ప్రభాకర్, మెప్మా టీఎంసీ రఘురాం, శ్యాంబాబు, ఆర్పీలు పాల్గొన్నారు.

నస్పూర్‌లో స్వచ్ఛతా హీ సేవా

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 25: నస్పూర్ మున్సిపాలిటీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని తీగల్‌పహాడ్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులచే మానవహారం నిర్వహించి, స్వచ్ఛతాపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తి గత శుభ్రతతో పాటు తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రేగుంట చంద్రశేఖ